# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక


సంపుటి : 01 సంచిక : 514 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.13 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875








# ప్రభుత్వ వసతి గృహాల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఎస్సీ బిసి ఎస్టీ సంక్షేమ వసతి గృహాల డైట్ బిళ్ళు**
**బిసి ఎస్సీ వసతి గృహాల ,ఔట్ సోర్స్ ,కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి ,**
**గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలి,**
**ఎంపీ రాజ్యసభ టైగర్ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు,**
**టీ ఎస్ ఎస్ ఏ ప్రతినిధులు**
**వయవస్థాపక అధ్యక్షులు కూరెళ్ల మహేష్**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం**






నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్/నవంబర్ 12/ తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 26న హలో విద్యార్థి చలో భద్రాచలం విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయండి , ఈరోజు హైదరాబాద్ విద్యానగర్లోని టైగర్ ఆర్ కృష్ణన్న ఎంపీ రాజ్యసభ ,నివాసం వద్ద హలో విద్యార్థి చలో భద్రాచలం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు గురుకులాలకు సొంత భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా 8 నెలల నుండి ఎస్సీ వసతిగృహాల్లో బీసీ వసతి గృహాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ,ఉద్యోగులకు వేతనాలు ఇవ్వక చాలా ఇబ్బందులు పడుతున్నారు ,వెంటనే ఎస్సీ ,బీసీ ,ఎస్టీ ,ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ,ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం ఉద్యోగాలను ఆదుకోవాలని వారి డిమాండ్ చేసినారు ,ఇక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులాలకు సొంత భవనాలు మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరేల మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం అలాగే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్నది ,కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని వసతి గృహాలకు సొంత భవనాలు ,గురుకులాలకు సొంత భవనాలు ఔట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల గోస చాలా దారుణంగా ఉన్నది , హలో విద్యార్థి చలో భద్రాచలం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చి ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముంపు మండలాలను తెలంగాణలో కలిపి విద్యార్థులకు న్యాయం చేయాలని వారి ఇబ్బందులను గుర్తించాలని వారు కోరినారు ,ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థి నాయకులు కూరేళ్ల ఉదయ్, ధర్మారపు చంద్రశేఖర్, నాని, నాని ,శివ, సిద్దు, సాత్విక్, మోహన్, ప్రభుదాస్ ,బీసీ సంఘ నేతలు బీసీ సంఘ నేతలు నీలం వెంకటేష్ ,అంజి జిల్లా పెల్లి తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా.. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ

**మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం**
**ఈరోజు జరగాల్సిన భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు**
**రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం**




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు జరగాల్సి ఉన్న ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

# అశ్రమ పాఠశాలలో అక్రమ డిప్యూటేషను రద్దు చేయాలి

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ బాబు కి వినతి పత్రం**
**ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్**

జనగాం జిల్లా నవంబర్ 12 న్యూస్

జనగాం జిల్లాలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయుల అక్రమ డిప్రెషన్లు రద్దుచేసి పాఠశాలలను రక్షించలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు కి వినతి పత్రం ఇచ్చి వారు మాట్లాడుతూ. జనగం జిల్లాలో ప్రస్తుతం నాలుగు గిరిజన సంక్షేమ పాఠశాలలో నడుస్తున్నవి నర్మేటా జనగాం మరియు స్టేషన్ఘన్పూర్ లో బాలికలు మరియు బాలురు (02) ఈ పాఠశాలలో గిరిజన పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్నారు వీరి తల్లిదండ్రులు అత్యంత పేదవారు కావటం వల్ల హైదరాబాద్ కరీంనగర్ హనుమకొండ పట్టణాల్లో కూలినాలు చేసుకుంటూ జీవిస్తున్నారు ఉపాధ్యాయులపై నమ్మకంతో వారు ఎప్పుడో ఒకసారి పిల్లలను చూడడానికి వెళ్తారు కాగా ప్రస్తుత జనగాం డిటిడిఓ ఈ పాఠశాలల ఉపాధ్యాయులను పీజీహెచ్ఎంలను డిప్యూటేషన్ పేరుతో వారి సొంత ఇండ్ల దగ్గర ఉన్న పాఠశాలలకు పంపినారు ఇక్కడి విద్యార్థులకు సరైన బోధన లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు నర్మేటా స్టేషన్ ఘన్పూర్ ల పీజీహెచ్ఎంలు ఇద్దరినీ హన్మకొండ డిప్యూటేషన్ పై పంపినారు ఈ రెండు పాఠశాలలకు చెందిన స్కూల్ అసిస్టెంట్లు ఐదుగురిని డిప్యూటేషన్ పై మ్యాస్ పి ఈ టి .తెలుగు. ఫిజిక్స్. బోధించే సి ఆర్ టి లను సైతం డిప్రెషన్ పేరుతో ములుగు మహబూబాద్ జిల్లాలకు పంపినారు ఈ విద్యార్థులకు ఆటలు కూడా చదువులో భాగం కానీ ఈ రెండు పాఠశాలల పిడి లు డిప్యూటేషన్ పై వెళ్ళినారు పిల్లలకు ఆటలు లేవు. ఒక్క టీచర్ కి ఒకే విద్యా సంవత్సరంలో రెండు కంటే ఎక్కువ డిప్యూటేషన్లు ఇస్తున్నారు పేద విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన కరువైంది వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఏమాత్రం చలనం లేదు కావున జనగం హనుమకొండ జిల్లాల డిటిడిఓ ఇచ్చిన అన్ని డిప్యూటేషన్లను రద్దు పరిచి విచారణ చేయించి జనగాం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు రక్షించగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది



# సొంతింటి కల సాకారం చేస్తాం



నివాస్ న్యూస్ ప్రతినిధి

కడప: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారం చేస్తామని, 2029 నాటికి ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి సర్కారు ఏర్పడిన 17 నెలల వ్యవధిలోనే రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 గృహ ప్రవేశాలు చేపట్టామని, ఉగాది నాటికి మరో 5.98 లక్షల గృహ ప్రవేశాలు చేపడతామని తెలిపారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో 'మన ఇల్లు %–% మన గౌరవం పేరిట' రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 గృహాలను పేద కుటుంబాలకు అందించి వారిని గృహ యజమాలను చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవగుడిపల్లిలో ఇద్దరి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. అనంతరం సభావేదిక ప్రాంగణంలో హౌసింగ్, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

# డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు చర్యలు : హోంమంత్రి అనిత

నివాస్ న్యూస్ ప్రతినిధి

పాయకరావుపేట/ ఎస్.రాయవరం (అనకాపల్లి జిల్లా) : రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు, మాదక ద్రవ్యాలను, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు యువత, ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం పాయకరావుపేటలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యాన అభ్యుదయం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి అనిత ప్రారంభించారు. పాయకరావుపేట నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకూ సుమారు నెల రోజుల పాటు ఈ ర్యాలీ కొనసాగుతుందని హోం మంత్రి తెలిపారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కోరారు. గంజాయి రవాణా, సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే 112, 1972 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉంటామంటూ సమాజం నుంచి మాదక ద్రవ్యాలను పారదోలుతామంటూ స్థానిక యువతతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాయకరావుపేట సిఐ జి అప్పన్న ఆధ్వర్యాన జరిగిన ఈ ర్యాలీలో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా, జిల్లా అడిషనల్ ఎస్‌పి (క్రైమ్) ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్‌పి శ్రావణి, నర్సీపట్నం డిఎస్‌పి శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ జి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేటలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రానికి అడ్డరోడ్డు జంక్షన్‌కు చేరుకుంది. నర్సీపట్నం డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, స్థానిక సిఐ లడ్డు రామకృష్ణ నేతృత్వంలో పోలీసులు ర్యాలీకి స్వాగతం పలికారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీల్లో కాంస్య పథకం సాధించిన శశిరేఖ, రోషిని. 5వ స్థానం పొందిన అరవింద్, కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బి.రూప కర్ని..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి 10 వరకు పెద్దపల్లి జిల్లా కేంద్రం గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 58వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో ఛాంపియన్షిప్ క్రీడల్లో మక్తల్ మండలం, కర్ని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు వై. శశిరేఖ, రోషిని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహిళ జట్టు తరఫున ఆడి ,అసమాన క్రీడా నైపుణ్యత ప్రదర్శించి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టు గెలుపునకు కృషిచేసి , కాంస్య పథకాన్ని, మెరిట్ సర్టిఫికెట్లు పొందినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు. అలాగే బాలుర జట్టులో డి. అరవింద్ పాల్గొని ఐదవ స్థానం పొందినట్లు బి.రూప తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్, ఖో ఖో కోచ్ బి. రూప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో క్రీడల్లో శశిరేఖ, రోషిని కాంస్య పథకాన్ని సాధించడము ఆశామాసి కాదని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, నిత్యం ఉదయం, సాయంత్రం ఖో ఖో క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇవ్వడం వలన మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో క్రీడల్లో రాణించి బ్రాంజ్ మెడల్ సాధించిన శశిరేఖ, రోషిని, అరవిందు (ఐదో స్థానం)లను, అందుకు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ బి.రూపను, తెలంగాణ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ .కృష్ణమూర్తి, అడ్వైజర్ బి.గోపాలం, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి విలియం, పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.

## విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి మహేష్ గౌడ్ వినతి..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం తెలంగాణలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీ పాల్ రెడ్డికి సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం హైదరాబాదులోని తన నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.రాష్ట్రంలోని అనేక పాఠశాలలో కనీస మరుగుదొడ్లు,మూత్రశాలలు లేవని విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని తెలిపారు.ప్రభుత్వం 8700 కోట్ల ఫీజు బకాయిలు ఉంటే కేవలం 600 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అదికూడ విడుదల చేయలేదని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకీ ప్రభుత్వ విద్య నిర్వీర్యం అవుతుందని కనీసం విద్యార్థుల గోడును వినే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల గడుస్తున్నా రాష్ట్రంలో కనీసం విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేస్తూ విద్యార్థులకు మౌళిక సదుపాయాలను కల్పిస్తూ తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనికి గాను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

## అమరావతి అటవీ భూముల పరిరక్షణపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం.



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 12**

అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు వెబ్ సైట్ లో వెల్లడించాలి.. ఎవరి ఆక్రమణలో ఎంత ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకు తెలియాలి. అటవీ ఆస్తులు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి.. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణపై విజిలెన్స్ రిపోర్టులను ప్రాతిపదికగా తీసుకొని ముందుకు వెళ్లాలి.రాజకీయాలకు అతీతంగా భావితరాలకు ప్రకృతి సంపద అందించాలి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## కిన్నెరసానిలో ఐటిడిఏ జోనల్ స్థాయి గిరిజన క్రీడలకు ఏర్పాట్లు పూర్తి

క్రీడా మైదానాన్ని పరిశీలించిన ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా క్రీడా అధికారి బి.గోపాల్ రావు




**నివాస్ న్యూస్ పాల్వంచ**

ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ ఆదేశానుసారంగా ఈ నెల 18,19 తేదీలలో ప్రభుత్వ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో భద్రాచలం ఐటిడిఏ 7 జోన్ల స్థాయి లీగ్ పోటీలు మరియు ఎంపికల గిరిజన క్రీడలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు క్రీడా పాఠశాల ప్రాంగణంలో అన్ని క్రీడలకు సంబంధించిన వాలీబాల్, కబడ్డీ,ఖో-ఖో,టెన్నికోయిట్, విలువిద్య మైదానం,400 మీటర్ల పరుగు పందెం మరియు బాల బాలికల కోసం వాలీబాల్,కబడ్డీ,ఖో-ఖో, విలువిద్య,అథ్లెటిక్స్,చేస్ టెన్నికోయిట్,క్యారమ్స్ ఆట స్థలాలు సిద్ధం చేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 3, 4, 5 తేదీలలో వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో జరగనున్న రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాల్ రావు, ఎ.ఎస్.ఓ లు కొమరం వెంకట నారాయణ, సోయం నాగేశ్వరరావు,బండ రాంబాబు, ప్రధానోపాధ్యాయులు యన్.చందు,పి.డి ఎస్..బాల సుబ్రమణ్యం,పి..రాంబాబు, ఐ.గోపాలరావు,బి.మోతిలాల్,వి. ముత్తయ్య, వీరభద్రం, డి.అంజి, కోచ్‌లు వాసు,ప్రసాద్ పాల్గొన్నారు.

## జన్ సున్వాయి శేషన్ మరియు బిర్స ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి : ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఏఎస్

టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచనలు చేసిన పిఒ



**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 19 మండలాలలో గుర్తించిన 131 ఆది సేవా కేంద్రాలలో ఈనెల13 మరియు 15వ తేదీలలో జరిగే జన్ సున్వాయి సెషన్ మరియు బిర్స ముండా జయంతి ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం నాడు తన చాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిర్సా ముండ జయంతి కార్యక్రమాలు 19 మండలాలలోని 131 ఆదిసేవ కేంద్రాలలో నియమించబడ్డ ఐటీడీఏ నోడల్ అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు,తాసిల్దారులు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, సంబంధిత అధికారులతో ఈ తేదీలలో జరిగే కార్యక్రమాలపై పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జన్ సున్వాయి శేషన్ మరియు బిర్స ముండా జయంతి కార్యక్రమాలకు గిరిజన ప్రజాప్రతినిధులను, గిరిజన పెద్దలను మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలనీ, కార్యక్రంలో భాగంగా ఇతర పథకాల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, మరియు గ్రామాలలో నిర్వహిస్తున్న సమీక్షలపై స్థానిక ప్రజల స్పందనలు ఎలా ఉన్నది తెలుసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఆది సేవా కేంద్రాలలో 15న భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఇతర గిరిజన స్వాతంత్ర్య వీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి వారిని స్మరించుకోవాలని, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, ఆది కర్మయోగి కార్యకర్తలు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి తద్వార పురోగతి సాధించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. సంబంధిత ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియమించబడ్డ సంబంధిత అధికారులు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంఅయ్యేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

## హైదరాబాద్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరైన ప్రకాష్‌రాజ్.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

బెట్టింగ్ యాప్ స్కామ్‌లో గతంలో ఈడీ విచారించింది.. సీఐడీ కూడా విచారించింది.బెట్టింగ్ యాప్ స్కామ్‌లో నా భాగస్వామ్యం లేదని చెప్పా.. యాప్‌కు సంబంధించి ప్రకటనలో పాల్గొన్నా.2016 సమయానికి ఇంకా బెట్టింగ్ మొదలు కాలేదు.. 2016లో గేమ్ అనుకుని యాడ్ చేశామని చెప్పా. ఆ తర్వాత బెట్టింగ్ అని తెలిసి యాడ్ నుంచి తప్పుకున్నా.. 2017లో బెట్టింగ్ యాప్ బ్యాన్ జరిగింది. నేను ఎలాంటి పేమెంట్ తీసుకోలేదని చెప్పాను.. ఇతర బెట్టింగ్ యాప్‌లకు చేశారా అని అడిగితే లేదని చెప్పా. బెట్టింగ్ యాప్‌కు సంబంధించి వివరాలు కూడా సమర్పించా.. సమర్పించిన బ్యాంకు ఖాతా వివరాల్లో ఏమీ లేదని తేలింది. బెట్టింగ్ యాప్ వల్ల యువత జీవితాలు పాడైపోతున్నాయి : నటుడు ప్రకాష్‌రాజ్

## ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ






నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధిలోని విగలాంగుల కాలనీ లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణల కార్యదర్శుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్గొంటారు అని చెప్పారు.ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లను కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తలిపారు.వేలాది మందితో నిర్వహించనున్న ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి యస్. కె.సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జీపుజాతాలు ప్రారంభంకానున్నాయని,సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం,నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు.ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,కల్లూరి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు కె.సారయ్య,సర్ రెడ్డి పుల్లారెడ్డి,రేసు ఎల్లయ్య,చంద్రగిరి శ్రీనివాసరావు, సాలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య దాసురు, కమటం వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ముప్ప వెంకటేశ్వర్లు తాతాజీ, మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్,పీఈటీ పోస్టులు అప్గ్రేడ్ చేయాలి : టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.సుక్య

**నివాస్ న్యూస్ పాల్వంచ**

గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికై టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాల్వంచ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పాల్వంచ మండలం అధ్యక్షులు సుక్య మాట్లాడుతూ..గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్, పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేయాలని,25 ఏళ్లుగా పనిచేస్తున్న సిఆర్టీలు, 30 ఏళ్లుగా సేవలందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం యన్.చందు,శంకర్,బాల సుబ్రమణ్యం,స్వరూపరాణి, ఇంగ్లీష్ బాలు,సతీష్ కుమార్, స్వామిభగవాన్ దాస్, పద్మావతమ్మ,కోటేశ్వరరావు, రామ్ ధన్,అంజయ్య,కృష్ణ, విజయమ్మ,రవి,శశిగ్నత, వెంకన్న,భాస్కర్, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 12 యూపీఎస్సీ మెయిన్స్ 2025 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు గత ఏడాది రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది కూడా ఈ పథకం కింద సింగరేణి సంస్థ అధ్వర్యంలో 202 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 43 మంది



తాజాగా యూపీఎస్సీ మెయిన్స్? ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వీరందరికీ గతేడాది మాదిరిగా ఈసారి కూడా ఇంటర్వ్యూలకు సన్నద్ధం అయ్యేందుకు మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందించనున్నారు.

## కాసేపట్లో ఢిల్లీలో భద్రతా వ్యవహారాల కేంద్ర కేబినెట్ కమిటీ భేటీ.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం. ఆ తర్వాత కేంద్ర మంత్రివర్గం సమావేశం. కారు పేలుడు ఘటనలో తదుపరి కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్. భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు. కుట్రకు పాల్పడిన వారిని శిక్షిస్తామని వార్నింగ్. దౌత్యపరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే అవకాశం. అంతర్గత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం.

# ఈ నెల 21లోగా హాజరవుతా సీబీఐ కోర్టుకు తెలిపిన జగన్

యూరప్ పర్యటన తర్వాత నవంబర్ 14న హాజరుకావాలన్న కోర్టు
తొలుత వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన జగన్
మంగళవారం విచారణలో మినహాయింపు మెమో ఉపసంహరణ




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 22

అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత జగన్ ఈ నెల 21వ తేదీలోగా హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు ఎదుట హాజరుకానున్నారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ దాఖలు చేసిన మెమోను జగన్ ఉపసంహరించుకున్నారు.

వివరాల్లోకి వెళితే, అక్టోబర్‌లో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక నవంబర్ 14న కచ్చితంగా వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతు విధించింది. ఈ గడువు సమీపిస్తున్న వేళ, ఈ నెల 6న వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ ఆయన మెమో దాఖలు చేశారు.

మంగళవారం ఈ మెమోపై సీబీఐ ప్రధాన కోర్టు న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం విచారణ చేపట్టారు. జగన్‌కు మినహాయింపు ఇవ్వడాన్ని ఈ సందర్భంగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బెయిల్ షరతుల ప్రకారం ప్రతి విచారణకు ఆయన హాజరుకావాల్సిందేనని స్పష్టం చేస్తూ కౌంటర్ దాఖలు చేసింది.

దీనిపై జగన్ తరఫు న్యాయవాది జి. అశోక్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... హైకోర్టు గతంలోనే ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి ఇబ్బందికరమనే ఉద్దేశంతోనే మినహాయింపు కోరామని, అంతేకానీ కోర్టుకు హాజరయ్యేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు.

అనంతరం, తాము ఈ నెల 21వ తేదీలోగా కోర్టు ముందు హాజరవుతామని పేర్కొంటూ కొత్త మెమో దాఖలు చేస్తున్నట్లు న్యాయవాది తెలిపారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి, గతంలో దాఖలు చేసిన మినహాయింపు మెమోను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యానికి నేడు ముందడుగు పడింది.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 12

రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. 38 మెగా పరిశ్రమల్నీ సీఎం గారు ప్రారంభించారు. ఒక్క ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభిస్తాయి. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి గారి సంకల్పం ఈ ఎంఎస్ఎంఈల ద్వారా నెరవేరుతోంది. పరిశ్రమల ఏర్పాటుతో అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల వైఖరితో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోతే మేం అధికారంలోకి వచ్చాక ఏపీకి చలో చలో అంటూ పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయి.

# నమో అంటే నాయుడు మోదీ మంత్రి లోకేశ్



ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 12

దిల్లీపరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దిల్లీలో ఆయన మాట్లాడుతూ.. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని, పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయని చెప్పారు. నమో అంటే నాయుడు, మోదీగా అభివర్ణించారు. 'విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. ఏపీకి ఈ అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం' అని అన్నారు.

# ఢిల్లీ ఎల్ ఎన్ జె పి ఆసుపత్రికి ప్రధాని మోడీ. ఢిల్లీ పేలుడు ఘటన బాధితులకు ప్రధాని మోడీ పరామర్శ.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12

భూటాన్ పర్యటన ముగించుకొని రాగానే నేరుగా ఆసుపత్రికి వెళ్లిన ప్రధాని మోడీ. ఎల్ ఎన్ జె పి.ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ప్రధాని మోడీ. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని. మరికాసేపట్లో పేలుడు ఘటనపై ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష.

# నటుడు నాగార్జునపై మంత్రి కొండా సురేఖ ట్వీట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12

నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యల పట్ల.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ అర్ధరాత్రి ట్వీట్ నాగార్జున కుటుంబాన్ని కించపరిచే ఉద్దేశం నాకు లేదు నాగార్జున బాధపడి ఉంటే చింతిస్తున్నా నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా-కొండా సురేఖ

# పోలీసు కస్టడీకి నెల్లూరు లేడీ డాన్ నిడిగుంట అరుణ



నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 12

నెల్లూరు లేడీ డాన్ నిడిగుంట అరుణను పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు విజయవాడ కోర్టు అనుమతించింది. వారం రోజుల పాటు అరుణను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండు రోజుల పాటు విచారించేందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత.




విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 12

248 కిలోల గంజాయిని సీజ్ చేసిన డి ఆర్ ఐ అధికారులు. ఒడిశా నుంచి యూపీ తరలించేందుకు విజయవాడలో ఉంచిన గంజాయి. విజయవాడ నుంచి తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మీదుగా ఉత్తరప్రదేశ్ కి గంజాయి తరలిస్తున్న నలుగురు సభ్యులను అరెస్టు చేసిన అధికారులు.

# జిందాల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన పంజాబ్ బృందం

గుంటూరు : రోజు రోజుకీ విస్తరిస్తున్న నగరాల్లో చెత్త డంపింగ్ యార్డ్‌లు లేకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు దోహదపడతాయని పంజాబ్ ప్రభుత్వ స్పెషల్ సెక్రెటరి పర్మీందర్ పాల్‌సింగ్ అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్టడీ టూర్‌లో భాగంగా బుధవారం పంజాబ్ నుండి స్పెషల్ సెక్రెటరి పర్మీందర్ పాల్ సింగ్, పగ్వారా కార్పొరేషన్ కమిషనర్ అక్షిత గుప్తా, పిఎంఐడిసి సీనియర్ మేనేజర్ సిమర్జీత్ కౌర్ నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ని పరిశీలించారు. తొలుత ప్లాంట్ సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏయే మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది,

# బోగోలు మండలం టీడీపీ నాయకుల ఉత్సాహభరితమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం..

టిడిపి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా" కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి






కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు బుధవారం చారిత్రాత్మకంగా నిలిచిన రోజు. పార్టీ పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో భాగంగా బోగోలు మండల టీడీపీ నాయకుల ప్రమాణ స్వీకార మహోత్సవం కావలి టిడిపి క్యాంపు కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కావలి నియోజకవర్గ పరిశీలకులు దొడ్డ సుబ్బారెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజర్రై, కొత్తగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్ స్థాయి నాయకులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం పసుపు జెండాలతో, నినాదాలతో, టీడీపీ అభిమానులతో సందడి చేసింది. ప్రతి మూలలో "జయహో చంద్రన్నా %-% అనే నినాదాలు మార్మోగాయి. కొత్తగా నియమితులైన నాయకులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించేందుకు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో అంకితభావంతో ముందుకు సాగేందుకు ప్రతిజ్ఞ చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్లు, కో-క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇంచార్జ్లు, కో-యూనిట్ ఇంచార్జ్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు, శ్రేణి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రారంభం నుంచి ముగింపు వరకు టిడిపి శ్రేణులు ఉత్సాహభరిత వాతావరణంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ "టిడిపి కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. మీరు గెలుస్తేనే పార్టీ గెలుస్తుంది. ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. నిబద్ధతతో, నిజాయితీతో పనిచేసే వారికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటా. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మన యువ నేత నారా లోకేష్ గారు ఇచ్చిన బాధ్యతలను అందరం కలిసి నెరవేర్చుదాం" అన్నారు.పార్టీ శ్రేణుల్లో క్రమశిక్షణ, ప్రజల సమస్యలపై చురుకైన స్పందన, గ్రామస్థాయిలో బలమైన సంఘటనా నిర్మాణం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. టీడీపీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ప్రజల మన్ననలు పొందిన పార్టీగా నిలవడానికి కారణం కార్యకర్తల కష్టమేనని గుర్తుచేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కావలి నియోజకవర్గ పరిశీలకులు దొడ్డ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ "కావలి నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. కావ్య కృష్ణారెడ్డి గారి నాయకత్వంలో టీడీపీ మళ్లీ బలోపేతంగా ముందుకు సాగుతోంది. కార్యకర్తలు సత్తా చాటే సమయం వచ్చింది" అన్నారు.

# పేదలకు సొంత ఇళ్ల గృహప్రవేశాలు కోడిపందాల దిబ్బ, నగరేశ్వరస్వామి కాలనీ



నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ (నవంబర్ 12): పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలోని పెనుగొండ మండలంలోని కోడిపందాల దిబ్బ, నగరేశ్వరస్వామి కాలనీల్లో పేద కుటుంబాలకు పంచబడిన ఇళ్ల గృహప్రవేశాలు బుధవారం ఘనంగా జరిగినాయి. ఆచంట నియోజవర్గం ఎమ్మెల్యే పితాని తనయుడు యువ నాయకుడు వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఆనందాన్నిపంచుకున్నారు.వెంకట్ మాట్లాడుతూ, "ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల గృహసంకల్ప పనులపై కట్టుబడగా, ఇప్పటివరకు 17 నెలల్లో 3,00,192 ఇళ్లు పేదలకు అందజేసాం. 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించే లక్ష్యంతో సీఎం నిరంతరం పనిచేస్తున్నారు" అని తెలియజేశారు. ఈ ఇళ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం ఏవై) 1.0 పథకంలోని భాగంగా నిర్మించబడ్డవని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ శ్యామలా సోనీ శాస్త్రి మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించే సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఈ గృహప్రవేశాలు గ్రామ ప్రజల కలలను నిజం చేసిన ముఖ్య ఘట్టం. ప్రజల సంతోషమే ప్రభుత్వ విజయానికి ఆధారం"అనిఅభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ రుద్రరాజు వెంకట్రామరాజు, ఎమ్మార్వో జి. అనిత కుమారి, ఎండిఓ డి. సూర్యనారాయణమూర్తి, హౌసింగ్ ఏఈ జి. లక్ష్మణ్, అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.కొత్త ఇళ్లలో లబ్ధిదారులుఅడుగుపెట్టడంతో సర్వగ్రామం పండుగ వాతావరణంలో నిలవడం సందడి తెచ్చింది. వెంకట్ లబ్ధిదారులకు శుభాకాంక్షలతో పాటు ప్రభుత్వం పేదల సంకల్పాన్ని వెల్లడిస్తూ మరింత సంకల్పంతో ముందుకు సాగాలని బలంగా పేర్కొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



నెల్లూరు రూరల్ (కోవూరు) నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం చిన్న పడుగు పాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 2 వేల 15 పేదల పక్కా గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండలం చిన్న పడుగుపాడు గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ లే అవుట్లో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి నిర్మాణాలు పూర్తయిన 38 పక్కా ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ గత ప్రభుత్వం వేసిన లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా పేదల ఇళ్ల నిర్మాణం, ఇంటి స్థలాల మంజూరులో జాప్యం జరిగిందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం నేటి పక్కా ఇళ్ల ప్రారంభోత్సవంతో సాకారం అయిందన్నారు. చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ లే అవుట్ లో పక్కా ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. నూతన గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్లో సిసి రోడ్ల కోసం 10 లక్షలు కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది మన ప్రభుత్వ సంకల్పమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా 98 "ఎన్టీఆర్ నగర్ లే అవుట్ల" లో 8 వేల 160 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా ఉండాలన్నదే సిఎం నారా చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. నియోజకవర్గంలోని ఎన్టీఆర్ నగర్ లే అవుట్ల లో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక వసతులు కల్పించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను కోరారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేయిస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో సౌకర్యాలు లేని సొంత స్థలాలలో లేఅవుట్లు వేసి ప్రజాధనం కొల్లగొట్టారని ఆరోపించారు. వైసిపి పాలనలో విడవలూరు మండలం వావిళ్లలో గిరిజనుల పక్కా గృహాల నిర్మాణంలో కాంట్రాక్టర్లు పాల్పడ్డ మోసాన్ని ఆమె కలక్టర్ హిమాన్షు శుక్లా దృష్టి తెచ్చారు. రాష్ట వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి పేదోళ్ల సొంతింటి కలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాకారం చేశారన్నారు. అనంతరం చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్లో పూల పుష్పరాణి, మత్స్య పద్మావతి, పోలిశెట్టి వెంకటమ్మ, గందెళ్ళ లక్ష్మి, పొన్నపూడి శాంతమ్మ అనే పక్కా గృహాల లబ్దిదారులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇళ్ల తాళాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ప్రత్యూష, జిల్లా హౌసింగ్ పిడి వేణుగోపాల్, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, చిన్న పడుగుపాడు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న,టిడిపి నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంబేటి పెంచలయ్య, బత్తల రమేష్, ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.

# భర్త మరణం - ఇల్లు దగ్ధం : నడివీధినపడిన గిరిజన మహిళ

రాజవొమ్మంగి(అల్లూరి):నివాస్ న్యూస్ ప్రతినిధి కట్టుబట్టలతో గిరిజన మహిళ వీధినపడింది. మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ, మిరియాలవీధి గ్రామానికి చెందిన కుంజం సత్యవతి అనే గిరిజన మహిళ సత్యవతి. ఆమె భర్త పెద్దకాపు (58) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. భర్త దహన సంస్కారాలను నిర్వహించి తీవ్ర విషాదంలో ఉన్న సమయంలోనే ఆ మరణ బాధ నుండి కోలుకోక ముందే అదే రోజు తెల్లవారుజామున అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది.ఇంట్లో వస్తువులు, డబ్బులు, బంగారం సర్వస్వం కాలిపోయి బూడిదవ్వడంతో గిరిజన మహిళ కట్టుబట్టలతో వీధిన పడింది. సత్యవతి ఇద్దరు పిల్లలు వివాహాలు చేసుకొని వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. 11 తేదీ మంగళవారం భర్త పెదకాపు మరణించడంతో బాధలో ఉండగా తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అవడంతో ఆ కుటుంబానికి తీవ్ర బాధ ఏర్పడిందని గ్రామ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు వివరించారు. ఒకే రోజు రెండు దుర్ఘటనలతో జీర్ణించుకోలేకపోతున్నానని గిరిజన మహిళ సత్యవతి రోదిస్తున్న తీరు చూపరులను కలిసి వేసింది.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం చేసింది తెలుగోడే




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

జైషే మొహ్మద్ భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నం చేసింది తెలుగు ఆఫీసర్ సందీప్ చక్రవర్తి. కర్నూలుకు చెందిన సందీప్ 2014 ఐపీఎస్ ఆఫీసర్. చాలాకాలంగా కశ్మీర్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లలో సమర్ధంగా విధులు నిర్వర్తించి ఆరుసార్లు ప్రెసిడెంట్ మెడల్ పొందారు. గత నెలలో పలుచోట్ల జైషే పోస్టర్లు చూసి, కెమెరాల్లో పాత కేసు నిందితులు ముగ్గురిని గుర్తించి 2 వారాలు విచారించారు. దీంతో డాక్టర్ల భారీ టెర్రర్ ప్లాన్ బయటపడింది.

# ఢిల్లీ పేలుడు ఘటనలో అనుమానిత కారు స్వాధీనం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

కారును స్వాధీనం చేసుకున్న ఫరీదాబాద్ పోలీసులు ఖండవాలి గ్రామం దగ్గర పార్క్ చేసి ఉన్న కారు కారులో పేలుడు పదార్థాలు ఉండొచ్చని అనుమానం కారును తనిఖీ చేయనున్న ఎఫ్ఎస్ఎల్, దర్యాప్తు సంస్థలు అనుమానిత కారు నెంబర్ DL10CK0458 డా.ఉమర్ పేరుపై రిజిస్టర్ అయిన ఎకో స్పోర్ట్స్ కారు

# ఢిల్లీ పేలుడు కేసులో కొత్త విషయాలు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

బాబ్రీ మసీదు వార్షికోత్సవంరోజున ఉగ్రదాడికి ప్లాన్ డిసెంబర్ 6న దేశవ్యాప్త పేలుళ్లకు డా.ఉమర్ ప్రణాళిక ఉగ్రవాదుల అరెస్ట్‌తో ఎర్రకోట దగ్గర ఆకస్మిక దాడి తబ్లిగి జమాత్ మసీదులో ప్రార్థనల అనంతరం దాడి ఉమర్ మసీదులోకెళ్లిన దృశ్యాలు సీసీకెమారాలో రికార్డు

# హైదరాబాద్ హై అలెర్ట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పేల్చేస్తామని ఇండిగో ఎయిర్ లైన్స్ ఆఫీస్‌కి బెదిరింపు మెయిల్ దేశవ్యాప్తంగా ఆరు ఎయిర్‌పోర్ట్‌లకు బాంబు బెదిరింపులు హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, త్రివేండ్రం, గోవా ఎయిర్ పోర్టులు పేల్చేస్తామని ఇండిగో ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా ఆఫీసులకు మెయిల్స్ పంపిన దుండగులు

ఢిల్లీ ఘటన నేపథ్యంలో హై అలెర్ట్ హైదరాబాద్ వ్యాప్తంగా షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్టాండ్‌లలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నాదెండ్ల : మండలంలోని గణపవరంలో శ్రీ వెంకట క్రిష్ణ ఎంటర్‌ప్రైజెస్ జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు కేంద్రాన్ని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రారంభించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, చైర్మన్ షేక్ కరిముల్లా, జనసేన నాయకులు తోట రాజారమేష్ తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన పత్తిని తెచ్చుకోవాలని రైతులకు సూచించారు. నల్లబర్లీ పొగాకు ఇంకెక్కడైనా మిగులు ఉంటే దాన్ని కూడా కొనుగోలు చేయిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు పంటను ఇక్కడ అమ్ముకోవచ్చిన ఎమ్మెల్యే చెప్పారు.

# ఢిల్లీ పేలుడు కేసులో కొత్త విషయాలు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

బాబ్రీ మసీదు వార్షికోత్సవంరోజున ఉగ్రదాడికి ప్లాన్ డిసెంబర్ 6న దేశవ్యాప్త పేలుళ్లకు డా.ఉమర్ ప్రణాళిక ఉగ్రవాదుల అరెస్ట్‌తో ఎర్రకోట దగ్గర ఆకస్మిక దాడి తబ్లిగి జమాత్ మసీదులో ప్రార్థనల అనంతరం దాడి ఉమర్ మసీదులోకెళ్లిన దృశ్యాలు సీసీకెమారాలో రికార్డు

# హైదరాబాద్ స్ట్రాంగ్ రూమ్లో ఈవీఎంలుభారీ భద్రత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా పోలింగ్ స్టేషన్ల నుంచి ఎన్నికల సిబ్బంది ఈవీఎంలను యూసుఫ్గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్కు తరలించారు. కేంద్ర సాయుధ బలగాల భద్రత నడుమ కేటాయించిన రూట్లలో ప్రత్యేక బస్సుల్లో సిబ్బంది ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్కు భద్రంగా చేర్చారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో పటిష్ఠ భద్రతను అధికారులు ఏర్పాటు చేశారు.

# చంచల్ గూడ జైల్లో ఉద్రిక్తత




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య ఘర్షణ.. ఇద్దరికి తీవ్రగాయాలు. ఆసుపత్రికి తరలింపు ఒక కేసులో నిన్న రిమాండ్ నిమిత్తం చంచల్ గూడ జైలుకు వచ్చిన జాబ్రీ జాబ్రీని జైలులో చూసి అతనితో ఉన్న పాత గొడవల కారణంగా, అతనిపై దాడికి పాల్పడిన దస్తగిరి ఘర్షణలో ములాఖాత్ రూములోని అద్దాలు ధ్వంసం తీవ్ర గాయాలపాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన జైలు సిబ్బంది.

# విశాఖపట్నం భాగస్వామ్య సదస్సుకు సన్నద్ధమైన విశాఖ.




**విశాఖపట్నం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 12**

ఈనెల 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం – సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ.. దేశ, విదేశాల నుంచి హాజరుకానున్న వివిధ సంస్థల ప్రతినిధులు. పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. సదస్సు వేదికగా సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు. నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు.. ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు. రాష్ట్రంలో పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు.. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతులమీదుగా ఎల్లుండి ప్రారంభంకానున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు.


# వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయండి : కలెక్టర్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా : వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ, జిల్లా నీటి విడుదల, పారిశుధ్య పనులపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి తాగునీటి కనెక్షన్ ఇప్పించాలన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కోసం వాటర్ డ్రాయల్‌లో భాగంగా 1.865 టిఎంసి నీటిని కేటాయించేలా ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో రాష్ట్రానికి కేటాయించిన132 టీఎంసీలలో అనుమతులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర రహదారులు, అటవీశాఖ, మైనింగ్ అంశాలపై సమీక్షించారు. జెడ్పి సిఇఒ జ్యోతిబసు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ చంద్రశేఖర్, డిపిఒ నాగేశ్వరరావు నాయక్, డిఇఒ ఎల్.చంద్రకళ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, భూగర్భ జల శాఖాధికారి రామ్‌బాలాజీరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు, ఆర్.అండ్.బి ఇఇ గీతారాణి, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ముత్తయ్య పాల్గొన్నారు. అనంతరం నరసరావుపేట మండల పరిధిలో మహిళలు తాగునీటి నాణ్యత పరీక్షలపై కలెక్టర్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు.

# కేంద్ర మంత్రి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ అరెస్ట్ వారెంట్.. రూ.99 లక్షలు కొట్టేసిన కేటుగాడు

**పుణే వృద్ధురాలికి డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు**
**నిర్మలా సీతారామన్ సంతకంతో కూడిన వారెంట్ పంపిన సైబర్ నేరస్థులు**
**బ్యాంకు ఖాతాలోని సొమ్మంతా బదలాయించుకుని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన వైనం**
**పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 12**

సైబర్ నేరస్థులు రోజురోజుకూ తెలివిమీరిపోతున్నారు. సరికొత్త ఎత్తులతో ఉన్నత విద్యావంతులనూ మోసం చేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో మరో కొత్త వ్యూహంతో మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా పుణేకు చెందిన ఓ వృద్ధురాలిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి రూ.99 లక్షలు కాజేశారు. ఇందుకోసం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓ అరెస్ట్ వారెంట్ ను సృష్టించారు. దీంతో ఉన్నతవిద్యావంతురాలు, ఎల్ఐసీ మాజీ ఉన్నతాధికారి అయిన ఆ వృద్ధురాలు నమ్మి మోసపోయారు. పుణే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూణేకు చెందిన 62 ఏళ్ల మహిళ ఎల్ఐసీలో ఉన్నతోద్యోగం చేసి పదవీ విరమణ చేశారు. ఇటీవల ఆమెకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డ్ తో లింక్ అయిన ఓ ఫోన్ నెంబర్ తో దుండగులు ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని అవతలి వ్యక్తి బెదిరింపులకు గురిచేశాడు. ఈ విషయంపై సీనియర్ ఆఫీసర్ వీడియో కాల్ లో మాట్లాడతారంటూ ఫోన్ పెట్టేశాడు. కాసేపటి తర్వాత సీనియర్ పోలీస్ ఆఫీసర్ జార్జ్ మాథ్యూ పేరుతో మరో దుండగుడు వాట్సాప్ వీడియో కాల్ చేశాడు. ఆమె ఆధార్ కార్డ్ తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తో ఆర్థిక మోసాలు జరిగాయని, ఈ కారణంగా మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేశామని చెప్పాడు. ఇందుకు సంబంధించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంతకంతో జారీ అయిన ఓ నకిలీ అరెస్ట్ వారెంట్ ను వాట్సాప్ చేశాడు. మనీలాండరింగ్ కేసు కావడంతో దర్యాప్తు కోసం బ్యాంకులో ఉన్న నగదు మొత్తం తాము సూచించిన ఖాతాకు బదిలీ చేయాలని, ఆర్బీఐ తనిఖీ తర్వాత ఆ మొత్తం తిరిగి ఆమె ఖాతాలో జమ అవుతుందని నమ్మబలికాడు. నిధులు బదిలీ చేయకుంటే జైలుకు వెళ్లాల్సి వస్తుందని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధితురాలు దుండగుడు చెప్పిన బ్యాంకు ఖాతాలకు రూ.99 లక్షలు బదిలీ చేసింది. ఆ తర్వాత దుండగుడికి ఫోన్ చేసేందుకు ప్రయత్నించగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించింది. పుణే సైబర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ మానుకోవాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



చీపురుపల్లి : రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యాన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బుధవారం ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గరివిడి నుంచి ద్విచక్ర వాహన ర్యాలీతో చీపురుపల్లి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న వైద్యం, విద్య రెండింటిని ప్రైవేటుపరం చేసి కాసులు గుంజుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనను చంద్రబాబు మానుకోవాలని హెచ్చరించారు. సామాన్య ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు ఉచిత వైద్య విద్యను అందజేయాలన్న లక్ష్యంతో వైసిపి హయాంలో రాష్ట్రంలో సుమారు 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని ప్రైవేటుపరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యతోపాటు, పేదలకు వైద్యాన్ని కూడా దూరం చేసిందన్నారు. ఈనేపథ్యంలో ప్రజల గొంతును గవర్నర్‌కు తెలియజేయాలన్న లక్ష్యంతో వైసిపి ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి పాలన మళ్లీ రాష్ట్రంలో రావడం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మండల పార్టీ నాయకులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు, వైసిపి నాయకలుఉ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గజపతినగరం : మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఆధ్వర్యాన ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం నుంచి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రత్నకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలనర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, జైహింద్, బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, గేదెల జగదీష్, రంగుపురం సర్పంచ్ లక్ష్మణరావు, మంత్రి సూర్య, పప్పల గురు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణదారులకు మంజూరు పత్రాలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



వినుకొండ : పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల మండలం గుర్రప్ప నాయుడుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. వినుకొండ నియోజకవర్గంలో 6273 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని, గుర్రప్ప నాయుడుపాలెంలో 15 మందికి పత్రాలు అందించామని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లిస్తామని చెప్పారు. వైసిపి పాలనలో 4.73 లక్షల ఇల్లు రద్దుచేశారని, 2.73 లక్షల మంది పేద లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు చెల్లించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇళ్ల మంజూరుతోపాటు ఇళ్ల స్థలం లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున ఇస్తుందని, అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట : పట్టణంలోని 207 మందికి మంజూరు పత్రాలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లతో కలిసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందించారు. ఒక కుటుంబంతో కలిసి కొత్తగానిర్మించిన ఇంట్లోకి గృహప్రవేశం చేశారు. ఇంట్లో దీపం వెలిగించి ఆ ఇంటివారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మట్లాడుతూ జనవరి నాటికి నియోజకవర్గంలోని పేదలకు మరో 1148 ఇళ్లు అందిస్తామని చెప్పారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి రూ.2.50 లక్షల వరకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్లు మంజూరైన వారు నిర్మాణం పూర్తి చేస్తేనే మరో దశ కేటాయింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పల్నాడు జిల్లాలో 11,200 ఇళ్ల నిర్మాణం పూర్తవగా చిలకలూరిపేట నియోజకవర్గంలో 1418 పూర్తయినట్టు తెలిపారు. పేదల గృహ సముదాయాల్లో విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, నాయకులు తోట రాజారమేష్, నెల్లూరి సదాశివరావు, కరీముల్లా, షేక్ రఫాని, పఠాన్ సమధ్ ఖాన్ పాల్గొన్నారు.

మాచర్ల : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏపీ గృహ నిర్మాణ సంస్థ, పిఎంఎవై అర్బన్ 2.0 పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలకు అనుమతి పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందజేశారు. 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో అర్హులందరూ సమీపంలో ఉన్న సచివాలయంలో నివేశ స్థలాలు, గృహ నిర్మాణాలకు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరిమధు యాదవ్, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, హౌసింగ్ డీఈ బాలు నాయక్, ఏఈ సాతులూరి మరియదాసు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# దిగ్భ్రాంతికరం

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరం. 13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. తమ పనుల్లో తలమునకలై ఉన్న అనేకమంది ఏం జరిగిందో తెలుసుకునేలోపే తమ చుట్టూ శరీర అవయవాలు తెగిపడి ప్రాణాలు కోల్పోవడమో, క్షతగాత్రులై హాహాకారాలు చేస్తూ పడిపోవడమో, అత్యంత భీతావహంగా ఆ ప్రాంతమంతా మారిపోయింది. భారీ విస్ఫోటనంతో భయపడి పరిగెడుతున్న తమపై మృతుల శరీర భాగాలు ఎగిరిపడ్డాయని, సెకన్లలోనే ఎర్రని పొగ ఆకాశమంతా కమ్మేసిందని, కిలోమీటర్ల మేర శబ్దం వినిపించిందన్న ప్రత్యక్ష సాక్షుల కథనాలు అందరినీ బాధిస్తాయి. ఈ ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే.

గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. తాను ముందస్తు హెచ్చరికలు చేసినా, కేంద్రంలోని హోం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్ల ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తరువాత మళ్లీ కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి రావడానికి ఈ ఘటన అనంతరం సాగిన విద్వేష ప్రచారం ఉపయోగపడిందనేది విశ్లేషకుల భావన. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' అనంతరం విదేశాంగ కార్యదర్శి ప్రకటించారు. ఆ తరువాత దేశంలో సంఘ్ శ్రేణులు చేసిన ప్రచారం అనేక చోట్ల ఒక మతస్తులపై దాడికి కారణమవడం గర్హనీయం. అన్ని మతాలు శాంతి, అహింసను ప్రబోధించేవే. కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి, అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని, కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదండలందించేవే.

దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ పాలనా వైఫల్యం తప్ప వేరొకటి కాదు కదా! ఢిల్లీలో శాంతిభద్రతల బాధ్యత కేంద్ర హోం మంత్రిత్వశాఖదే. కనుక సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత వారిదే.

ఏ దేశమైనా ప్రగతి సాధించాలంటే శాంతియుత వాతావరణం అత్యవసరం. భిన్నత్వంలో ఏకత్వం, బహుళత్వంతో కూడిన సమాజమే భారతదేశం బలం. దీన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, ఒక మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతే బలమని చాటిచెప్పాలి. అది ఏ మతానికి చెందినదైనా ఉగ్రవాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం ప్రజల సమైక్యత పైన, లౌకిక విలువలపైన ఆధారపడి సాగాలి. ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి. విద్వేష విషానికి ఐక్యతే విరుగుడుగా భుజం భుజం కలిపి ముందుకుసాగితే ఉగ్ర భూతాన్ని అణగదొక్కగలం.

## పరుగు పందెం మరియు వాలీబాల్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన గీతమ్స్ విద్యార్థులు.



వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఈనెల 7 మరియు 8 తేదీలలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి మరియు జిల్లాస్థాయిలో నిర్వహించిన ఖో ఖో అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో గీతమ్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గీతమ్స్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ మాలపాటి కృష్ణవేణి తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని క్రీడాకారులకు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు 03 శాతం రిజర్వేషన్ ఉందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ అండర్ 14 ఖో ఖో విభాగంలో మువ్వ యోగి రంజిత్ జిల్లాస్థాయిలో అర్హత సాధించి రాష్ట్రస్థాయికి ఎన్నిక కాగా అండర్ 17 విభాగంలో నక్క సాయి చరణ్ రెడ్డి మరియు మారెళ్ళ వెంకట అవినాష్ రెడ్డి అర్హత సాధించారని మరియు అండర్ 17 అథ్లెటిక్స్ పోటీలలో 800 మీటర్ల పరుగు పందెం పోటీలలో నక్క సాయి చరణ్ రెడ్డి ప్రధమ స్థానం సాధించాడని అండర్ 17 వాలీబాల్ పోటీలలో ఆళ్ల విశాల్ రెడ్డి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక అయ్యాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు గోపి, సాల్మన్, అజయ్, సుమంత్, సూర్య పాల్గొన్నారు.

## మనసులో మాట

# చీరకట్టులో అదరగొడుతోంది..



సరదా కోసం, పాకెట్ మనీ కోసం నేర్చుకున్న హూలా హూప్ డ్యాన్స్ ఇప్పుడు ఆమెకు కెరీర్ అయింది. ఢిల్లీకి చెందిన 24ఏళ్ల ఇష్నా కుట్టీ ఈ మధ్య చీరకట్టుతో హూప్ డ్యాన్స్ స్టెప్పులేస్తున్న వీడియోను ట్విట్టర్‌లో 'శారీ ఫ్లో' హ్యాష్‌ట్యాగ్ పేరుతో పోస్ట్ చేసింది. 'హూలా హూప్ డ్యాన్స్‌కు ప్రొఫెషనల్ ఆర్ట్‌గా గుర్తింపు తీసుకువస్తాను' అంటున్న ఆమె విశేషాలివి...

"చీరకట్టుకొని హూప్ డ్యాన్స్ చేయడానికి కారణం ఉంది. మనదేశ సంస్కృతిలో ఎంతో వైవిధ్యం ఉంది. ఒక్కో ప్రాంతంలోని మహిళల చీరకట్టు ప్రత్యేకంగా ఉంటుంది. చీరలో డ్యాన్స్ చేయడం సౌకర్యంగా, సంతోషంగా ఉందని చెప్పాలనే ఆలోచనతోనే 'శారీ ఫ్లో' వీడియో చేశాను. ఈ వీడియోను ఇప్పటికే మూడు లక్షల మందికి పైగా చూశారు. నాకు హూప్ డ్యాన్స్ మీద ఇష్టం ఎలా పెరిగిందంటే... నేను యూట్యూబ్‌లో హూప్ డ్యాన్స్ వీడియో ఒకటి చూశాను. పదేళ్ల క్రితం హూప్ డ్యాన్స్ గురించి తెలుసుకున్నా. గత ఆరేళ్లుగా ఈ డ్యాన్స్‌ను సాధన చేస్తున్నా. ఔత్సాహికులకు శిక్షణ ఇస్తున్నా. హూపింగ్‌లో నాకు నచ్చేది ఏమంటే ఎవరైనా తేలిగ్గా నేర్చుకోవచ్చు. ఇంతకుముందు నా జీవితంలో ఒక్కసారి కూడా డ్యాన్స్ చేయలేదు. హూపింగ్ మీద మొదట్లో ఇష్టం ఉండకపోయేది. హూప్ డ్యాన్స్‌ను ఒక హాబీగా, పాకెట్ మనీ కోసం నేర్చుకున్నా. కానీ కొద్దిరోజుల్లోనే హూప్ డ్యాన్స్ మీద ఇష్టం పెరిగింది. ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీ నుంచి సైకాలజీ డిగ్రీ చదివిన తరువాత పూర్తిస్థాయిలో హూప్ డ్యాన్స్ మీద దృష్టి పెట్టాను.

ఇందులోనూ రకాలున్నాయిదేశవ్యాప్తంగా పలుచోట్ల నేను హూప్ డ్యాన్స్ వర్క్‌షాప్స్ నిర్వహించాను. 20 నుంచి 30 మంది బ్యాచ్‌గా ఉన్నవాళ్లకు నేర్పించాను. ఇప్పుడు మనదగ్గర వందల సంఖ్యలో హూప్ డ్యాన్సర్స్ ఉన్నారు. హూపింగ్ అనేది ఒక 'ఫ్లో ఆర్ట్'. డ్యాన్స్‌లో కదా జాజ్, హిప్ హాప్ ఉన్నట్టే ఇందులో జగ్లింగ్, పోయ్ స్పిన్నర్స్, స్లాక్లిన్నింగ్, అక్రో యోగా రకాలున్నాయి. శారీలో హూప్ డ్యాన్స్ ఇంతకుముందు చాలామంది చేసి ఉంటారు. అయితే నాకుంటూ ప్రత్యేకత ఉండాలనే ఆలోచనతో విభిన్న రకాల ఆర్ట్‌ఫామ్స్‌ను చూపించాలనుకున్నా. నాకు చీర కట్టుకోవడం అంటే చాలా ఇష్టం. శారీతో హూప్ డ్యాన్స్ చేయాలనే ఆలోచన అనుకోకుండా వచ్చింది. వెంటనే శారీ ఫ్లో యాష్‌ట్యాగ్‌తో కొన్ని వీడియోలు చేయాలనుకున్నా. 'ఢిల్లీ 6' సినిమాలోని 'జెండా పూల్' పాట వింటూ చీర కట్టుతో హూప్ డ్యాన్స్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

హూప్ ఫెస్టివల్స్ నిర్వహిస్తానా శారీ హూప్ డ్యాన్స్ వీడియో వైరల్ అయ్యే సమయానికి నేను హూప్ ఫ్లో కంపెనీ రిజిస్టర్ చేసే పనిలో ఉన్నా. వచ్చే వారంలో ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్నా. హూప్ ఫెస్టివల్స్ నిర్వహి ంచి, హూప్ డ్యాన్సర్లలో జోష్ నింపాలనుకుంటున్నా. హూప్ డ్యాన్స్ ఇంకా చాలామందికి తెలియదు. వారందరికీ తెలిసేలా చేయాలనుకుంటున్నా. చాలామంది నన్ను అడుగుతుంటారు 'హూప్ డ్యాన్స్ బాగుంది సరే. ఇంతకీ నువ్వు ఏం చేస్తావు?' అనే వారందరికీ నేనేంటో, నా ప్రత్యేకత ఏంటో తెలిసేలా చేయాలనుకుంటున్నా".

# గ్రామీ రేసులో ఆల్‌రౌండర్!

సంగీతం, నటన, సామాజిక సేవ, అల్ట్రా మారథాన్... 'రంగం ఏదైనా అత్యుత్తమంగా ప్రయత్నించడం, అత్యున్నత ఫలితం సాధించడం నా లక్ష్యం' అంటారు గాయని ప్రియ దర్శిని. సంగీత ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైన గ్రామీ పురస్కారానికి తాజాగా ఆమె తొలి ఆల్బమ్ 'పెరిఫెరీ' నామినేట్ అయింది. ఇప్పుడామె తన చిన్ననాటి కలను నెరవేర్చుకోడానికి మరొక్క అడుగు దూరంలో ఉన్నారు. ప్రియ దర్శినిది ముంబయ్‌లో స్థిరపడిన తమిళ కుటుంబం. ఆమె బామ్మ భరతనాట్య కళాకారిణి. శాస్త్రీయ సంగీత గాయని కూడా. ఆమె పేరే ప్రియదర్శినికి పెట్టారు. "పేరునే కాదు కళాస్ఫూర్తిని కూడా బామ్మ నుంచే అందుకున్నాను. సంగీతాన్ని వృత్తిగా తీసుకొనేలా ఆమె నన్ను బాగా ప్రోత్సహించారు" అంటారు ప్రియ దర్శిని. అలా నాలుగేళ్ళ వయసులో ఆమె కర్ణాటక సంగీత పాఠాలు నేర్చుకోవడం మొదలుపెట్టారు. అప్పటి నుంచీ అదే ఆమె ప్రపంచమైపోయింది. కచ్చేరీలు కూడా చేశారు. ఆ తరువాత వివిధ సంగీత సంప్రదాయాలవైపు దృష్టి మళ్ళించారు. పాశ్చాత్య సంగీత రీతుల్ని కూడా అధ్యయనం చేశారు. దాదాపు వందకి పైగా రేడియో, టెలివిజన్ వాణిజ్య ప్రకటనలకూ, అనేక సినిమాల్లో సౌండ్ ట్రాక్‌లకు గళాన్ని అందించారు.

చదువుకోసం న్యూయార్క్ వెళ్ళి, అక్కడే స్థిరపడ్డారు.



# రెడ్ అండ్ వైట్ సలాడ్



కావలసిన పదార్థాలు : కోడిగుడ్లు-3, టామాట-1, నిమ్మకాయ-1, మిరియాలపొడి-అర టీస్పూన్, ఉప్పు-రుచికి సరిపడా.

తయారుచేసే విధానం : కోడిగుడ్లను ఉడికించి పైన పెంకు తీసివేసి, వాటిని నిలువు ముక్కలుగా కోసి ప్లేట్‌లో ఉంచుకోవాలి. టమాటాను కూడా బద్దలుగా కోసి కోడిగుడ్డు ముక్కల మధ్య ఒక్కోటి అమర్చాలి. వీటిపైన మిరియాలపొడి, ఉప్పు చల్లుకుని, ఏదైనా పండ్ల రసం తాగుతూ తినవచ్చు.

# చిలకడదుంప పాన్ కేక్



కావలసిన పదార్థాలు: మైదా- 1 కప్పు, గోధుమ పిండి- 1/4 కప్పు, ఉడికించి చిదుముకున్న చిలకడ దుంపలు- 1 కప్పు, పంచదార- 1/2 కప్పు, తేనె- 2 టేబుల్ స్పూన్లు, పాలు- 1 కప్పు, గుడ్లు- 2, దాల్చినచెక్క పొడి- 1/2 టీస్పూను, బేకింగ్ పౌడర్- 1 టీస్పూను, వెన్న- 3 టేబుల్ స్పూన్లు, నూనె- సరిపడా.

తయారీ విధానం: మైదా, గోధుమ పిండి, బేకింగ్ పౌడర్‌లను ఒక గిన్నెలో వేసి పాలుపోస్తూ జారుగా కలుపుకోవాలి. తరువాత గుడ్లు కూడా కొట్టి పోసి, చిలకడ దుంప గుజ్జు, వెన్న, తేనె, దాల్చినచెక్క పొడి, పంచదార చేర్చి బాగా గిలకొట్టుకోవాలి. పెనం వేడిచేసి ఒకటిన్నర టీస్పూను నూనె వేసి పెనం మొత్తం వ్యాపించేలా అటూ ఇటూ కదపాలి. తయారు చేసుకున్న పిండిని రొట్టెలా వేసి మూత పెట్టి ఉడికించుకోవాలి. ఒకవైపు ఉడికిన తరువాత మరో వైపు తిప్పి ఉడికించాలి. వెజిటేరియన్ వాళ్లు గుడ్లు వాడకుండా కూడా కూడా చేసుకోవచ్చు.

## ఆయుష్

# పొట్ట కొవ్వు కరగాలంటే.



సాధారణంగా అధిక బరువు ఉండే వారికి పొట్ట దగ్గర కొవ్వు బాగా ఉంటుంది. దీన్ని కరిగించాలంటే రోజూ కచ్చితంగా ఈ ఆసనాలు వేయాల్సిందే. పరిమితంగా తింటూ, క్రమశిక్షణతో ఈ యోగాసనాలు చేస్తే పొట్ట దగ్గర కొవ్వును తగ్గిస్తాయి. అవే ఇవి.. భుజాంగాసనంబోర్లా పడుకోవాలి.చేతులను నేలపై ఉంచాలి.చేతుల మీద బరువు మోపుతూ నడుము పైభాగాన్ని గాల్లోకి లేపాలి.ఈ భంగిమలో 25 నుంచి 30 సెకన్లు ఉండి తిరిగి క్రితం భంగిమలోకి రావాలి.ఆ ఆసనంతో కటి దగ్గరి కండరాలు బలపడతాయి. పైకడుపు, పొత్తి కడుపు దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది.అదే సమయంలో చేతుల మీద బరువు ఉంచడం వల్ల భుజాలు, చేతుల్లోని కండరాలు కూడా బలపడతాయి.

ఉష్ట్రాసనం

మోకాళ్ల మీద కూర్చుని, నడుము పైభాగాన్ని వెనక్కి విల్లులా వంచాలి.చేతులను వెనక్కి వంచి, కాలి మడమలను పట్టుకోవాలి.కాళ్ల మధ్య అడుగు ఎడం ఉండాలి.వెనక్కి వంగేటప్పుడు నడుము పైభాగంతో పాటు చేతులను కూడా వెనక్కి తీసుకెళ్లాలి.ఆ ఆసనంతో పొట్ట ప్రదేశంలోని కండరాలు సాగుతాయి.పొట్ట బిగుతుగా తయారవుతుంది.పిరుదుల మీద కూడా ఒత్తిడి పడుతుంది.

వశిష్టాసనం

కుడి మోచేయి ఆసరాతో పక్కకు పడుకోవాలి.కుడి కాలు ముందుకు, ఎడమకాలు వెనుకకు ఉంచాలి.చేయి మీద బరువు ఉంచి, నడుమును గాల్లోకి లేపాలి.ఇలా చేస్తున్నప్పుడు మోచేయి, పాదాలు మాత్రమే నేలను తాకి ఉండాలి.రెండో చేయి నేలమీద ఉంచిన చేతికి సమాంతరంగా గాల్లో లేపి ఉంచాలి.ఈ భంగిమలో 15 నుంచి 30 సెకన్లపాటు ఉండి, రెండో వైపు చేయాలి.ఈ ఆసనం కడుపు, వెన్ను, పిరుదులలోని కండరాలకు బలాన్నిస్తుంది.ఆ ప్రదేశాల్లోని కొవ్వు కరుగుతుంది.

పశ్చిమోత్తాసనం

ఈ ఆసనం సుఖాసనం, పద్మాసనం వేసిన తర్వాత చేయవచ్చు.నేలమీద కాళ్లు చాపి కూర్చోవాలి.ముందుకు వంగి రెండు చేతులతో పాదాలను పట్టుకోవాలి.వంగుతున్నప్పుడే తలను కూడా వంచుతూ, మోకాళ్లకు ఆనించాలి.ఈ భంగిమలో కనీసం ఒక నిమిషం పాటు ఉండాలి.ఈ ఆసనం వేయడం వల్ల పొట్ట మీద ఒత్తిడి పడుతుంది.ఆ ప్రదేశంలోని కొవ్వు కరగడంతో పాటు కటి కండరాలు బలపడతాయి.

# డయాబెటిస్ ఉంటే..!



యాబెటిస్‌తో బాధపడే వాళ్లు చలికాలంలో భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. వేడి నీటితో పాటు తాజా ఆహారాన్ని తీసుకోవాలి.

డయాబెటిస్ ఉండే వాళ్లు బీట్‌రూట్ తినకూడదనేది అపోహ మాత్రమే. బీట్‌రూట్ తియ్యగానే ఉండొచ్చు అయితే అందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువ ఉంటుంది. పొటాషియం, ఐరన్, మాంగనీస్ లాంటి మినరల్స్ పుష్కలం. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల గ్లూకోజ్ లెవల్స్ తక్కువగా ఉంటాయి. బీట్‌రూట్ పరోటా, బీటరూట్ చపాతీ, బీట్ రూట్ జ్యూస్ రూపంలో ఈ ఆహారాన్ని తినొచ్చు.చిలగడ దుంప తినటం మంచిది. అయితే వాస్తవానికి తీపిగా ఉండటం వల్ల డయాబెటిస్ ఉండే వారికి మంచిది కాదని కొందరంటారు. ఇది కేవలం అపోహ మాత్రమే. బంగాళదుంప కంటే ఇది ఎక్కువ మేలు చేస్తుంది. చక్కెర శాతాన్ని కంట్రోల్ చేసే శక్తి దీనికి ఉంటుంది. కార్బొహైడ్రేట్స్‌తో పాటు అధికశాతంలో న్యూట్రిన్లు ఉంటాయి.వంటకాల్లో ఉపయోగించే దాల్చిన చెక్క డయాబెటిస్‌తో బాధపడేవారికి మంచి చేస్తుంది. ముఖ్యంగా ఆహారం సాఫీగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది. దాల్చిన చెక్కతో టీ లేదా రోటీస్‌లో ఉపయోగించొచ్చు. నీటిలో నానబెట్టి తాగొచ్చు. చక్కెర శాతంతో పాటు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుందిది. డయాబెటిస్ ఉండేవారికి సూపర్ ఫుడ్ జామపండు. న్యూట్రిన్లు పుష్కలం ఉండే వీటిలో పొటాషియం, ఫైబర్, విటమిన్ పుష్కలంగా ఉంటుంది. సోడియం లెవెల్స్ తక్కువ ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉండే వాళ్లు అద్భుతమైన ఆహారంలా ఫీలవుతారు.ఆవ ఆకులు, కూరగాయలతో చేసిన సూప్స్ డయాబెటిస్‌తో బాధపడేవాళ్లు తీసుకోవాలి. రాగులతో చేసిన సంగటి, జొన్నలతో చేసిన రొట్టెలు, సజ్జలు లాంటి తృణ ధాన్యాలతో చేసిన ఆహారం తీసుకుంటే మరీ మంచిది. బరువు కంట్రోల్‌తో పాటు ఫుడ్ తిన్నట్లుంటుంది

## అంతర్యామి

# దివాకర నమస్తుభ్యం!





నారాయణ స్సరసిజాసన సన్నివిష్టః

సూర్యభగవానుడే శ్రీమన్నారాయణుడని శ్రీమద్రామాయణం వర్ణించింది. త్రిమూర్త్యాత్మకుడిగా, సర్వదేవతలకు ప్రతీకగా... ఋగ్యజుస్సామ వేదత్రయీమయుడు, త్రిగుణాత్మకుడు అయిన ఆయన సూర్యమండలం మధ్యలో ఉంటాడని పేర్కొంది. వేదమండలం ఋగ్వేదం. మధ్యభాగం(సూర్యుడు ఉండేది) యజుర్వేదం. కిరణావళి సామవేదం. సూర్యుడు జగచ్ఛక్షువని యజుర్వేదం చెబుతోంది. లోకంలోని సర్వ కర్మలకూ ఆయన సాక్షి. ఆదిత్యుణ్ణి రుద్రుడిగా 'శతరుద్రీయం', విష్ణువుగా 'విష్ణు సహస్రనామ స్తోత్రం' ప్రస్తుతించాయి. 'నారము' అంటే నీరు. నీటికి నిలయమైన మేఘం నారాయణ స్వరూపం. సకల చరాచర ప్రపంచానికి మేఘాల ద్వారా వర్షాన్ని కురిపించి, ప్రాణి కోటికి అన్నపానాదులతో పాటు వెలుగును, తేజస్సును ప్రసాదించేవాడు సూర్య భగవానుడు. భూమండలంపై సూర్యుడు తొలిసారిగా తన వెలుగును ప్రసరించిన రోజైన మాఘ శుద్ధ సప్తమి... సూర్య జయంతిగా ప్రాచుర్యం పొందింది. ఈ రోజున సూర్యుడు రథాన్ని అధిష్ఠించి ఉత్తర దిశగా పయనం ప్రారంభిస్తాడు కనుక 'రథ సప్తమి'గా ప్రసిద్ధి పొందింది.

సూర్యుడికి 'వివశ్వతుడు' అనే పేరుంది. ఆయన కుమారుడు వైవశ్వతుడు. అతని పేరు మీద 'వైవశ్వత మన్వంతరం' ప్రారంభమయినది కూడా రథసప్తమి నాడే! మత్స్య పురాణంలో రథ సప్తమికి సంబంధించిన వివరాలు చాలా ఉన్నాయి. 'మాంఅఘం'... మాఘం. 'అఘము' అంటే పాపాలు, దుఃఖాలు. 'మా' అంటే వాటిని పోగొట్టేది... మాఘం. ఈ మాసంలోని శుద్ధ సప్తమి నాడు ఉత్తర దిశగా ప్రయాణం ఆరంభించే సూర్యుడు లోకపాలన చేస్తూ, తనను ఆరాధించేవారి చింతలను దూరం చేస్తాడు. రథ సప్తమిలోని రథ, సప్త అనే పదాల అర్థం ఒకటే. ఆయనే రథంలా భూమితో పాటు ఇతర గ్రహాలపై తన తేజఃశక్తిని ప్రసరింపజేస్తూ ఉంటాడు. అవి ఆయన ద్వారా చైతన్యాన్నీ, కాంతినీ పొందుతూ ఉంటాయి. సూర్యుణ్ణి 'సహస్రార్చిస్సప్త జిహ్వః సప్తైధాః సప్తవాహనః' అని 'విష్ణు సహస్రనామ స్తోత్రం' సంభావించింది. ఏడు నాలుకలు కలిగిన సూర్యుడు అగ్ని స్వరూపుడు. ఆ నాలుకలు అగ్ని శిఖలు. ఆ అగ్ని శిఖలే అశ్వాలు. సూర్యారాధన వల్ల విజ్ఞానం, వర్చస్సు, విద్య, చైతన్యం, ఆయుష్షు, ఆరోగ్యం, సంతాన భాగ్యం కలుగుతాయని, వాత, పిత్త, కఫ దోషాలు నివారణ అవుతాయనీ యోగ, వైద్య శాస్త్రాలు చెబుతున్నాయి.

# జిల్లా తాగునీటి,పారిశుధ్య మిషన్ కమిటీ నందు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులకు పలు సూచనలు





నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా తాగునీటి మరియు పారిశుధ్య మిషన్ కమిటీ నందు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అనుమతులు త్వరిత గతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా దిశ నిర్దేశం చేశారు. జల జీవన్ మిషన్, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ, డిస్టిక్ ఆఫ్ నీటి విడుదల,శానిటేషన్ మిషన్ పనులపై సమీక్ష సమావేశం జరిగింది.రూరల్ వాటర్ సప్లై డిపార్ట్ మెంట్ మిషన్ పై జిల్లా కలెక్టర్ సమీక్షలో పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన మూడవ జిల్లా తాగునీటి మరియు పారిశుధ్య మిషన్ కమిటీ మీటింగ్ కలెక్టరేట్ నందు ఎస్.ఆర్. శంకరన్ హాల్ నందు నిర్వహించడం,పి. పి.టి మోడ్ లో వివరించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా తాగునీటి కనెక్షన్ ఇప్పించాలని, తాగు నీరు ఉన్న కనెక్షన్లు వదిలి, ఇంకా కావలసిన నీటిని కనెక్షన్లు ఇప్పిం చాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. సమావేశంలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు యొక్క పర్మిషన్స్ పై సమీక్షించడం జరిగింది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కొరకు వాటర్ డ్రాయల్ లో భాగం గా 1.865 టిఎంసి నీటిని కేటాయించుటకు నిర్ణయం తీసుకోవలసిందిగా కోరారు. ఈ ప్రాజెక్టుకు వాటర్ డ్రాయల్ పర్మిషన్ లో భాగంగా 1.865 టిఎంసి నీటిని కేటాయించుటకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారితో సమన్వయం చేసుకొని సేవింగ్స్ చూపెట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద ఆంధ్ర ప్రదేశ్ కేటాయించిన 132 టీఎంసీలలో పర్మిషన్ ఇప్పించవలసిందిగా మార్గదర్శనం చేశారు.అలాగే స్టేట్ హైవేస్, ఫారెస్ట్, బ్లాస్టింగ్, పర్మిషన్స్ మీద రివ్యూ చేసినారు ఈ సమావేశమునకు జడ్పీ సీ.ఈ.ఓ జ్యోతిబసు, జిల్లా గ్రామీణ నీటి సరపర ఇంజనీరింగ్ అధికారి ఇంజనీరింగ్ అధికారి చంద్రశేఖర్, డి.పి.ఓ నాగేశ్వరరావు నాయక్, జిల్లా విద్య శాఖ అధికారిని చంద్రకళ,డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, గ్రౌండ్ వాటర్ అధికారి రామ్ బాలాజీ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఎం జగ్గారావు,జిల్లా ఆర్. అండ్.బి అధికారిని గీతారాణి, జిల్లా అగ్నిమాపక దళ అధికారి శ్రీధర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ ముత్తయ్య హాజరయ్యారు.మంచి నీటి నాణ్యత పరిశీలన సమావేశానంతరం నరసరావుపేట మండల పరిధిలో మహిళల చేత త్రాగునీటి నాణ్యత పరీక్షలపై కలెక్టర్ కు ప్రజెంటేషన్ ఇప్పించినారు.

# టీడీపీ బలోపేతానికి కృషి చేయండి: ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



నివాస్ న్యూస్ ప్రతినిధి పొన్నూరు నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం పొన్నూరు నియోజకవర్గంలోని అన్ని కమిటీల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. పొన్నూరు, నిడుబ్రోలు, మండల, చేబ్రోలు, పెదకాకాని అధ్యక్షులుగా అహమ్మద్ ఖాన్, సుధీర్ బాబు, బాబురావు, రామరాజు, మురళీకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. పరిశీలకులుగా ప్రభాకర్, హనుమంతరావులు ఉన్నారు.

# మంగళగిరిలో చేనేత కార్మికుల భారీ ర్యాలీ

మంగళగిరి :నివాస్ న్యూస్ ప్రతినిధి చేనేత కార్మికులకు 40% మజూరి పెంచాలని చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పాత మంగళగిరిలోని భద్రావతిసమేత భావనా ఋషి కళ్యాణ మండపంవద్ద నుండి మెయిన్ బజార్ మీదగా బంగారపు కొట్ల బజారులోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ హాలు వద్దవరకు పెద్ద ఎత్తున ప్రదర్శన జరిగింది. అనంతరం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ నాయకులకు, మంగళగిరి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులు విక్రయదారుల సంఘాల వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, కమిటీ సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, పిల్లల మర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా చేనేత కార్మికులకు మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ వారికి రెండు సంవత్సరాలకు ఒకసారి సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపి మజూరి పెంపుదల చేయటం జరుగుతుందని తెలిపారు. ఈనెల 19వ తేదీతో రెండు సంవత్సరాల కాలపరిమితి ముగియనుండగా మెమోరాండమ్ ఇస్తున్నామని ఈ రెండు సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి కార్మికులకు వచ్చే మజూరి చాలక కార్మికులు అనేక ఇబ్బందులు




పడుతున్నారని అన్నారు. కావున 40% మంజూరి పెంచే విధంగా మాస్టారు వీవర్స్ అసోసియేషన్ వారు, మంగళగిరి వస్త్ర ఉత్పత్తిదారులు విక్రదారులు అసోసియేషన్ వారు ఆలోచించి మజూరి పెంచే విధంగా ఆలోచించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రదర్శనలో వందలాదిమంది చేనేత కార్మికులు మహిళలు పురుషులు పాల్గొన్న సందర్భంగా . మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాద్ (మణి), వస్త్ర ఉత్పత్తి విక్రయదారు ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు కాసుల రవి మాట్లాడుతూ సమన్వయ కమిటీ నాయకులు ఇచ్చిన మెమోరాండాన్ని తీసుకున్నాము

# ప్రముఖ సాహితీవేత్త కొలకలూరి ఇనాక్ కు గురజాడ పురస్కారం

విజయనగరం కోట : నివాస్ న్యూస్ ప్రతినిధి 2025 నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురుజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మల్లెమాల,




# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహ, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,

నివాస్ న్యూస్

# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.